గువ్వలను కలిసిన యువకులు

మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో యువకులు

చార కొండ, డిసెంబర్ 5 : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గురువారం మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్‌లో శుభ కార్యక్రమానికి హాజర య్యారు. ఈ సందర్భంగా గువ్వల సింగిల్ విండో మాజీ చైర్మన్ గజ్జెయాదయ్య గౌడ్, బీఆర్ఎస్ యూత్ ప్రసిడెంట్ చండీశ్వర్‌గౌడ్, నేతలు అల్వాల్ ఆంజనేయులు, సురేశ్‌గౌడ్, రామకృష్ణ, సలీం, రమేశ్, చండీశ్వర్ గౌడ్, నిఖిల్, యువకులు మర్యాద పుర్వకంగా కలి శారు.

రాజకీయ కక్షతోనే కేసులు

వంగూరు, డిసెంబర్ 5 : రాజ కీయ కక్షతోనే మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు నమోదు చేసిందని బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్‌రావు గురువారం ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయ లేక ప్రజలను పక్కదారి పట్టించే విధంగా ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయ లేక ప్రతి పక్షాలను అణగదొక్కే ప్రయత్నం చేస్తు న్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, డిసెంబర్ 5 : బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అరెస్ట్ అప్రజాస్వామ్యకమని బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు ప్రదీప్ గురువారం ప్రకటనలో ఖండించారు. ప్రాజాపాలన అంటూ గొప్పులు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్నదని ఆరో పించారు. హరీశ్‌రావు ప్రజల కోసం నిలబడడం నేరమా అని ప్రశ్నించారు. గురుకుల పాఠశాలలో ఫుడ్‌పాయిజన్‌పై పరిశీలించ డానికి వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేస్తున్నారని, రేవంత్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫల మైందన్నారు. అరెస్టులతో ప్రజల తరఫున చేస్తున్న పోరాటాన్ని ఆపలేరన్నారు. హరీశ్‌రావును బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

వన్యప్రాణులను కాపాడుకోవాలి

అవగాహన కల్పిస్తున్న ఫారెస్ట్ బీట్ అధికారి ఖాదర్‌పాషా

లింగాల, డిసెంబర్ 5: వన్యప్రా ణులను కాపా డుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతని ఫారెస్ట్ బీట్ అధికారి ఖాదర్‌పాషా పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎర్ర మొటలో అట వీ చట్టం 1967, వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం వన్యప్రాణి, అడవికి నిప్పుపెట్టడం తదితర అంశాలపై అటవీ ప్రాంతం సమీపంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఖాదర్‌పాషా మాట్లాడుతూ అడవికి నిప్పుపెట్టడం, చెట్లను నరకడంతో తరతరాలుగా పెంచి పోషిస్తున్న వృక్షజాతి సంపద నశించి పోతుందన్నారు. వన్యప్రా ణులను వేటాడడం, విద్యుత్ కంచె వేసి చంపడం, వాటి మాంసం విక్రయించడం, తినడం చట్టరీత్యా నేరమని సూచించారు. అటవీ భూముల హద్దులను ధ్వంసం చేసి పోడుభూ ములను చేయడం, అడవిలో ఇసుక, మొరం తీయడం నేరమన్నారు. అటవీ చట్టాలను ఉల్లంఘిస్తే అటవీ సంరక్షణ, వణ్యప్రాణుల చట్టాల ద్వారా జరిమానాతోపాటు జైలు శిక్ష ఉంటుందన్నారు. పులి వేటాడి పశువులు, మేకలను చంపితే అటవీ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే శాఖ పరంగా నష్టపరిహారం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. పశువుల కాపరులు వారికి కేటా యిం చిన ప్రాంతాల్లో మాత్రమే మేపాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు, గామస్తులు పాల్గొన్నారు.

రేపటి నుంచి మండల స్థాయి పోటీలు

బల్మూరు, డిసెంబర్ 5 : ఈనెల 7వ తేదీ నుంచి మండలస్థాయి ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాఘువులు తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సీఎం కప్–2024 అంశంపై సమావేశం నిర్వహించారు. ఈనెల 7, 8, 12న మండల స్థాయి వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, కోకో, యోగా పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోటీలను విజయవంతంగా నిర్వ హిచాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై రమా దేవి, అధికారులు ఉన్నారు.

ఆవంచలో ఉపాధి పనుల తనిఖీ

ఆవంచ జీపీలో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

తిమ్మాజిపేట, డిసెంబర్ 5 : తిమ్మాజిపేట మండలం ఆవంచ గ్రామంలో ఉపాధి పనులను ఆడిట్ అధికారులు శుక్రవారం పరి శీలించారు. అధికారులు నవీన్ బృందం గ్రామంలో పల్లెప్రకృతి వనం, ఎవెన్యూ ప్లాంటేషన్, సీసీ రోడ్డులను పరి శీలించి పనుల నాణ్యతను నమోదు చేసుకున్నారు. అనంతరం స్థానిక గ్రామ పంచాయతీలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో ఓబులేషు, అదనపు డీఆర్‌డీవో రాజేశ్వరీ, ఎంపీడీవో లక్ష్మిదేవి, ఏపీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

నేలను సంరక్షించుకుందాం..

- రైతులు మట్టి పరీక్షలు చేయించుకోవాలి
- కల్వకుర్తి ఏవో సురేశ్
- ఆయా గ్రామాల్లో ఘనంగా ప్రపంచ మృతిక దినోత్సవం

చారకొండలో మట్టి నమూనా పద్ధతులపై అవగాహన కల్పిస్తున్న ఏవో తనుజరాజ్

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 5 : కాలుష్యం బారిన పడకుండా నేలలను సంరక్షించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని కల్వకుర్తి మండల ఏవో సురేశ్ అన్నారు. గురువారం కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలోని రైతు వేదికలో ఏఈవో పాషా ఆధ్వర్యంలో ప్రపంచ మృతికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏవో హాజరై మాట్లాడారు. రైతులు సారవంతమైన నేలలపై మందులు, ఇష్టానుసారం ఎరువులను విని యోగించడం వల్ల నేలల తమ సారాన్ని కోల్పోతున్నాయని వివరించారు. నేలలో సారం ఉండే విధంగా సాంప్రదాయ పద్ధతులను వాడాలని రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రైతులు, అధికారులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 5 : మండలంలోని ముష్టిపల్లి, సాతా పుల్, కల్వకోలు, పెద్దకార్పాముల గ్రామాల్లో గురువారం నేల దినోత్సవాన్ని వ్యవ సాయ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేల సారంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు భూసారం పరీక్షలు చేయించుకుంటే అధిక దిగుబడి వచ్చేందుకు అవకాశం ఉంటుందని, నేల స్వభావం బట్టి పంటలను సాగు చేసుకోవాలని ఏడీఏ జగ్గునాయక్ అన్నారు. కార్యక్రమంలో ఈవోలు, రైతులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, డిసెంబర్ 5 : ఆరోగ్యవంతమైన నేల ఉన్నప్పుడే మనకు కావాల్సిన ఆహారం ఉత్పత్తి సాధ్యమవుతుందని, దాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తిమ్మాజిపేట మండల వ్యవ సాయ అధికారి కమ లేకుమార్ అన్నారు. గురువారం మండలంలోని మారేపల్లి రైతువేదిక వద్ద ప్రపంచ మృతిక(నేల) దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకం తగ్గించి పంటల మార్పిడి, సేంద్రియ సాగు చేప ట్టాల్సిన అవసరం ఉందన్నారు. రైతులందరూ వ్యవసాయంలో మార్పులు చేసు కోవాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు మట్టి నమూనాలు ఎలా చేసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో ఏఈవో సాయిరాం, రైతులు వెంకట స్వామి, పరందా ములు గౌడ్ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, డిసెంబర్ 5 : నేల కలు షితం కాకుండా భవిష్యత్ తరాలకు సజీవ వనరులను అందించడం మనందరి బాధ్యత అని వెల్దండ మండల వ్యవసా యాధికారి శోభారాణి అన్నారు. గురువారం వెల్దండ మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మృతిక (నేల) దినోత్సవం నిర్వ హిచారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు ఉన్నారు.

చారకొండలో..

చార కొండ, డిసెంబర్ 5 : మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతు వేదికలో గురువారం ప్రపంచ మృతిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో రైతు వేదికలో ఏవో తనుజరాజ్ మట్టి యొక్క పోషక విలువలు, మట్టి నమూన చేసే పద్ధతులపై రైతులకు అవగా హన కల్పించారు. మండలంలోని తిమ్మాయిపల్లి, సిరుసన గుండ్ల, జూపల్లి, గోకారం గ్రామాల్లో ఏఈవోల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యాద గిరి గౌడ్, ఏఈవోలు వంశీ, సంతోషి, అనుష, సుష్మ, రైతులు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, డిసెంబర్ 5 : ప్రతి రైతు పంటలు వేసేముందు మట్టి పరీక్షలు చేయిం చుకోవాలని శాస్త్రవేత్త సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని గంగారం, పాలెం, ఖానాపూర్ గ్రామాల్లో ప్రపంచ మృతిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్షలు చేసుకొని, ఆ పరీక్షల ఫలితాలను బట్టి ఎరువులను వేసు కోవాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, ఏవో నీతి, ఏఈవోలు విష్ణు, ఫరీద్, రైతులు పాల్గొన్నారు.

ఉప్పునుంతలో..

ఉప్పునుంతల, డిసెంబర్ 5: మండలంలోని ఏడు రైతు వేదికల్లో గురువారం ప్రపంచ నేల, మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రసాయన ఎరు వులకు బదులుగా పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువులు, జీవ ఎరువులను వాడాలన్నారు. రసాయన ఎరు వులు, కీటక, కలుపు మందులకు బదులుగా యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, డిసెంబర్ 5: మట్టిన మూనాలను సేకరించి అధిక దిగుబడి సాధించవచ్చని ఏవో అనిల్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని సూరాపూర్ రైతు వేదికలో ప్రపంచ నేల దినోత్సవాన్ని నిర్వ హిచారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. మట్టి నమూనాలు సేకరించడంతో ఏ నేలలో ఏఏ పంటలు సాగు చేసు కోవచ్చునో.. ఎంత వరకు సేంద్రియ ఎరువులు వాడవచ్చునో తెలుసుకోవచ్చన్నారు. రైతులు మట్టి నమూనాలు ఏ విధంగా సేకరించాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు తిరుపతయ్య, విష్ణు, మోతీలాల్, నిరంజన్, లింగస్వామి, మల్లేశ్, అలివేల, మత్రునాయక్, మణెమ్మ, వెంకటేశ్ పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మారేపల్లి రైతు వేదికవద్ద అవగాహన కల్పిస్తున్న ఏవో

బిజినేపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త సత్యనారాయణ

బోధనాభ్యసన సామగ్రితో పాఠ్యాంశాలు బోధించాలి

- డీఈవో రమేశ్‌కుమార్

ప్రార్థనలో పాల్గొన్న డీఈవో రమేశ్‌కుమార్

నాగర్‌క ర్నూల్ రూరల్, డిసెంబర్ 5 : ప్రతి ఉపా ధ్యాయుడు, విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, ఉపకరించే బోధనా పద్ధతులు, వారికి పట్టే సమయం, కావాల్సిన బోధనా భ్యసన సామగ్రితో ప్రణా ళిబద్ధంగా పాఠ్యాం శాలు బోధన కొనసాగించాలని డీఈవో రమేశ్‌కుమార్ ఉపాధ్యా యులకు సూచించారు. గురువారం తెలకపల్లి మండలంలోని రాంరెడ్డిపల్లి, చిన్న ముద్దనూర్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాంరెడ్డి ప్రాథమిక పాఠశాలకు ఉదయం 9గంటలకు ప్రార్థన సమయానికి డీఈవో రమేశ్‌కుమార్ హాజరై ఉపా ధ్యాయులు, విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని నాగనూల్ కస్తూర్బా గాంధీ విద్యాలయా న్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెంటరీ, స్టోర్‌రూమ్, కిచెన్, ప్లేగ్రౌండ్ తదితర వాటిని పరి శీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన సన్న బియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థు ల కోసం వండే కూరగాయలను డీఈవో పరి శీలించారు. విద్యార్థినులను పలకరించి వారికి అందిస్తున్న భోజన వసతి సదుపాయాలు, వి ద్యా బోధన, రోజువారి దినచర్య గురించి డీఈ వో ఆరా తీశారు. చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించారు. ఏమైనా సమస్యలుంటే సెక్టోరియల్ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు.

ఆశకార్యకర్త మృతికి సంతాపం

బల్మూరు, డిసెంబర్ 5: మండలంలోని గట్టుతుమ్మెన్‌లో ఆశ కార్యకర్త లలిత (45) గురువారం మృతిచెందింది. కొంతకాలంగా కడుపునొప్పి భరించ లేక పురుగు మందు తాగింది. చికిత్స పొందుతు గురువారం మృతి చెందింది. మృతురాలికి భర్త శంకర్, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతురాలి భర్త ఫిర్యదు మేరకు కేసు నమోద్ చేసి పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై రమా దేవి తెలిపారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ నాయకులు దేశ్యానాయక్, పర్వ తాలు, మల్లేశ్, శంకర్‌నాయక్, నిర్మల, శివ కుమార్ లలిత పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివా ళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అంగన్‌వాడీల బలోపేతానికి సహకరించాలి

మాట్లాడుతున్న సూపర్‌వైజర్ బీపాషా

ఉప్పునుంతల, డిసెంబర్ 5: అంగన్‌వా డీల బలో పేతానికి మండలంలోని స్వయం సహాయక సంఘాలు సహకరించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బీపాషా పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లా డారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగే ఆరో గ్యలక్ష్మి, పిల్లల పరిశుభ్రత, ప్రీస్కూల్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం సైదులు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై డబ్బాలు వేస్తే చర్యలు

రోడ్లపై ఉన్న డబ్బాలను పరిశీలిస్తున్న తాసీల్దార్ మోహన్

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 5 : మండల కేంద్రంలో జాతీయ రహ దారి వెంట అనుమతులు లేకుండా డబ్బాలు వేయడంతో వాహదారులకు ఇబ్బందులు కల్గుతున్నాయని, ఎవరైనా అనుమతులు లేకుండా రోడ్లపై డబ్బాలు వేస్తే చర్యలు తప్పవని తాసీల్దార్ జే. మోహన్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో రోడ్ల వెంట ఉన్న డబ్బాలను ఆయన పరిశీలించారు. కొన్ని చోట్ల డబ్బాల మూలంగా వాహన దారుల తోపాటు ప్రజలకు ఇబ్బం దులు కలుగుతున్నట్లు పేర్కొన్నారు. తాసీల్దార్ వెంట సిబ్బంది ఉన్నారు.

మధ్యాహ్న భోజనం వంట మనుషులకు పోటీలు

మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 5 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం మండలంలో మధ్యాహ్న భోజనం చేసే నిర్వాహకులకు ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వంటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం చేయాలంటే వంటలు చేసే నిర్వా హకుల చేతిలో ఉంటుందని, వారిని ప్రోత్సా హిచేం దుకు పోటీలను పెట్టినట్లు తెలిపారు. పోటీల్లో ప్రథమ బహుమతి పెద్దకార్పాముల పాఠశాల, ద్వితీయ బహుమతి పెద్దకొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల, తృతీయ బహుమతి టీపీఎస్ చెంచు గూడెంకు చెందిన మధ్యాహ్న భోజనం నిర్వాహకులు గెలుపొం దారు.

ఎమ్మెల్సీ చొరవతో మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ విడుదల

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 5 : జిల్లా కేంద్రంలోని మున్సిపాలి టీలో పని చేస్తున్న 120మంది సి బ్బందికి మూడు సంవత్సరాలా కిందట గత ప్రభుత్వం వేతనాలు పెంచడం జరిగింది. వేతనాలు పెం చిన సందర్భంగా రావాల్సిన ఏరియర్స్ చెల్లించకుండా అధికారులు డబ్బులు లేవనే సాకుతో కార్మికులను తీవ్ర మైన ఇబ్బం దులకు గురి చేస్తూ ఏరియర్స్ చెల్లించ లేదని మున్సిపల్ కా ర్మికులు పేర్కొన్నారు. ఈ ఏరియర్స్ కోసం గ తంలో పని చేసిన కమిషనర్లను కలిసిన అ ప్పుడు ఇప్పుడు అని కాలం గడిపారని, కార్మికులకు రావాల్సిన డబ్బులు మాత్రం రాలేదన్నారు. ఈ ఏరియర్స్ కోసం ఎన్నో దఫాలుగా ఆందో ళన కార్యక్రమాలు నిర్వ హిచగా ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి తనకు కొంచెం సమయం ఇవ్వాలని మున్సిపల్ కార్మికుల సమ్మెను వాయిదా వేయించారు. ఆ ఫలితంగా ఎమ్మెల్సీ చొరవతో కార్మికులకు రావాల్సిన రూ.35లక్షల ఏరియర్స్ అందాయని వీటి కోసం ప్రయత్నం చేసి ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో సీఐటీయూ నాయకులు కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రామయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి గీత,శేఖర్, కోశ ధికా రి సంధ్య పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చకుండా సంబురాలా ?

- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

కల్వకుర్తిరూరల్, డిసెంబర్ 5 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సంబురాలు చేసుకుంటారా అని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ప్రశ్నించారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఏడాది కాలంలో రేవంత్ సర్కార్ వైఫల్యాలను ఎండ గడుతూ చార్జ్‌షీట్ తయారు చేశామని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో బైక్ ర్యాలీలు నిరసనలు చేపడ తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్రామ పంచాయితీలకు ఎన్నికలను నిర్వహించలేని అసమర్థ సర్కార్‌గా కాంగ్రెస్ సర్కారు నిలుస్తుందని దుయ్యబ ట్టారు. ఈనెల 8వ తేదీన కల్వకుర్తి పట్టణంలో బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వ హిస్తున్నామని, ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దుర్గాప్రసాద్, హరిప్రసాద్, నర్సింహ, రాంచంద్రా రెడ్డి, పెద్దయ్య, బాలస్వామి, రాంపాల్‌నాయక్, దుర్గయ్య ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

చార కొండ, డిసెంబర్ 5 : రోడ్డుపై ఆగిఉన్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి బైక్ ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని బుధవారం చేసుకున్నది. ఎస్సై షంషుద్దీన్ తెలిపిన కథనం మేరకు మండలంలోని కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారి జూపల్లి వద్ద ప్రధాన రహదారిపై ట్రాక్టర్ ఆగిఉండగా అదే గ్రామానికి చెందిన హుస్సేన్ కల్వకుర్తిలోని గురుకుల పాఠశాలలో లెక్చలర్‌గా విధులు నిర్వ హిస్తున్నాడు. విధులు ముగించుకొని తిరిగి స్వగ్రామానికి తన బైక్‌పై వస్తుండగా రోడ్డుపై నిలిపి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొన్నాడు. దీంతో హుస్సేన్ తలపై బల మైన గాయాల య్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు వెల్దండలోని ఎన్నం దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు. దవా ఖానలో చికిత్స పొందుతున్న హుస్సే న్‌ను వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు గురువారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

కాంగ్రెస్ గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసింది

కొల్లా పుర్ రూరల్, డిసెంబర్ 5: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు అబద్ధాలతో అరవై ఆరు మోసాలతో సంవత్సర కాలాన్ని గడి పిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు అన్నా రు. గురువారం పట్ట ణంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ నాయకులతో కలసి కాంగ్రె స్ ప్రభుత్వ సంవత్సర పాలనపై విలేకరుల స మావేశం నిర్వ హిచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు కాంగ్రెస్ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలతో ప్రజలను గారడి చేసిందని ఎ ద్దేవా చేశారు. ఈ సమావేశంలో బీజేపీ మండ లాల అధ్యక్షులు, నాయకులు, తదిత రులు పాల్గొన్నారు.

రేపు ఆటో, క్యాబ్‌ల బంద్‌ను

విజయవంతం చేయాలి

నాగర్‌క ర్నూ లురూరల్, డిసెంబర్ 5 : నాగర్‌క ర్నూల్ జిల్లా పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్ పోర్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 7న జరిగే ఆటో, టాటా క్యాబ్స్ బంద్‌ను విజయవంతం చేయాలని శ్రీపురం ఆటో స్టాండ్ వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు కురు మూర్తి, ప్రధాన కార్యదర్శి రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో క్యాబ్, టాటా ఏస్ డ్రైవర్లకు ఇచ్చి హామీ అమలుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆటో క్యాబ్, టాటా ఏస్ డ్రైవర్ల బంద్ నిర్వ హిచాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాగర్‌క ర్నూల్ జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు బాల స్వామి, శ్రీనివా సు‌కుమార్, ఎల్లయ్య, ఆంజ నేయులు, క్యాబ్ డ్రైవర్లు ఉన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న

ధర్నా చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

నాగర్‌క ర్నూల్ రూరల్, డిసెంబర్ 5 : పోలీస్ నాగమ ణిని చంపిన నిందితుడిని శిక్షించాలని కేవీపీఎస్ నాయకులు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం ధర్నా నిర్వ హిచారు. ఈ సందర్భంగా జిల్లా అ ధ్యక్షుడు అంతటి కాశన్న మాట్లాడుతూ కులాంతర వివాహం చేసుకుందని అగ్రకుల దురహంకారంతో కానిస్టేబుల్ నాగమణిని ఆమె సోదరుడు పరమేశ్ హత్యకు చేశాడన్నారు. తక్షణమే పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాటం సంఘం జిల్లా కమిటీ డిమాం డ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివా స్, రాములు, కృష్ణ, చంద్రయ్య, చిన్నయ్య ఉన్నారు.

దుకాణంలోకి దూరిన పాము

అచ్చం పేట టౌన్, డిసెంబర్ 5: పట్టణంలోని ఓ లేడీస్ కార్నర్‌లోకి గురువారం పాము దూరింది. ప్రభుత్వ దవాఖాన ఎదురుగా ఉన్న దుకాణా సముదాయంలోని ఓ షాపులోకి పాము చొరబడడంతో యజమాని అటవీ అధికారులకు సమాచారం ఇచ్చాడు. దీంతో ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సుమన్ సహకారంతో పామును పట్టు కొని అటవిలో వదిలేశారు.

పశువైద్య శిబిరం

ఊర్కొండ, డిసెంబర్ 5 : మండలంలోని ఇప్పప హడ్, జకినాలపల్లి, జగబో యిన్ పల్లి, సర్పంపల్లి గ్రామాల్లో గురువారం పీవీ నర్సిం హరావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ హైదరా బాద్ వారి ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవస హాయం హాజర య్యారు.

కోటిగుట్ట తవ్వకాలపై తాసీల్దార్ విచారణ

కోటిగుట్ట వద్ద విచారణ చేస్తున్న సీఐ తాసీల్దార్

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 5 : కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామంలోని కోటిగుట్ట తవ్వకాలపై సీఐ నాగార్జున తాసీల్దార్ ఇబ్రహీం విచారణ నిర్వ హిచారు. సోమవారం ఎల్లికల్, కోటిగుట్టతండాకు చెందిన ప్రజలు గుట్ట తవ్వకాలను విచక్షణా రహితంగా చేస్తుండడంతో జీవరాశులు అంతరించిపోయే పరిస్థితి ఉందని తెలుపుతూ కల్వకుర్తి ఆర్డీవోకు, తాసీల్దార్‌కు విన తిపత్రాన్ని అందించారు. దీంతో ఆయన ఆదేశాలమేరకు అధికారులు గుట్ట వద్ద విచారణ చేప ట్టారు. అనుమతులు లేకుండా గుట్టల వద్ద బ్లాస్టింగ్‌లను నిర్వహిస్తున్నరని అక్కడ లభించిన సామగ్రిని సీజ్ చేసినట్లు తాసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై మాధవ రెడ్డి, ఆర్ఐ నాగచైతన్య తదిత రులు ఉన్నారు.

రుక్కుద్దీన్

సేవలు చిరస్మరణీయం

కల్వకుర్తిరూరల్, డిసెంబర్ 5 : మాజీ కోఆప్షన్ సభ్యుడు, మాజీ సర్పంచ్ రుక్కుద్దీన్ రాజకీయ సేవలు చిరస్మర ణీయమని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. కల్వకుర్తి మండలం జీడిపల్లిలో రుక్కుద్దీన్ మృతిచెందడంతో బీఆర్ఎస్ నాయకులు మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుడి కు టుంబస భ్యులను పరామర్శించారు. పరామర్శిం చిన వారిలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షాహేద్, సూర్యప్రకా శ్‌రావు, ఉన్నారు.

నెల్సన్ మండేలాకు నివాళి

బిజినేపల్లి, డిసెంబర్ 5 : మండలంలోని గంగారం ఉన్నత పాఠశాలలో గురువారం ప్రపంచ స్ఫూర్తి దాత, నల్ల సూర్యుడు నెల్సన్ మండేలా వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి హె చ్‌ఎం శ్రీధర్ పూలమాల వేసి నివా ళులర్పించారు.